# ఇది ఆరంభం మాత్రమే..

- అసలు లక్ష్యం వేరే ఉంది
- కార్యకర్తలు రెట్టించిన ఉత్సాహంతో పని చేయాలి
- మిమ్మల్ని కంటికి రెప్పలా కాపాడుకునే బాధ్యత నాది
- కేంద్రంలో మూడోసారి మోడీ ఆధ్వర్యంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం గొప్ప విషయం
- కిషన్ రెడ్డికి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి పదవి కేటాయించడం హర్షణీయం
- బండి సంజయ్‌ని కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రిగా నియమించడం అభినందనీయం
- కొత్తగూడెం లోనూ కాషాయాన్ని రెపరెపలాడిద్దాం
- బిజెపి జిల్లా అధ్యక్షుడు కేవీ రంగా కిరణ్ పిలుపు
- పాల్వంచలో బిజెపి పార్టీ ముఖ్య నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం





**కొత్తగూడెం, జూన్21(కెరటం ప్రతినిధి)**

"పార్లమెంట్, అసెంబ్లీ, ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి పెరిగిన ఓటు బ్యాంకు ఆరంభం మాత్రమేనని, అసలు లక్ష్యం వేరే ఉందని, ఆ లక్ష్యాన్ని సాధించేంతవరకు ఎట్టి పరిస్థితిలో విశ్రమించొద్దని, పోరాటం మనకు కొత్త కాదని, ఎదురీత ఇవాళ నేర్చుకున్నది కాదని, కచ్చితంగా ముందడుగు వేద్దామని, మరింత శక్తిని కూడ తీసుకొని తెలంగాణలో వచ్చే ఎన్నికల్లో కచ్చితంగా బిజెపి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేద్దామని, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కాషాయ జెండాను రెపరెపలాడిద్దామని" బిజెపి భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షులు కె.వి.రంగా కిరణ్ పిలుపునిచ్చారు. భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కమిటీ సూచన మేరకు భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని పాల్వంచ పట్టణంలో పెద్దమ్మ తల్లి గుడి వద్ద సాయి గణేష్ ఏసీ ఫంక్షన్ హాల్‌లో బిజెపి పార్టీ ముఖ్య నాయకులు, మండల అధ్యక్షులు, కార్యకర్తలతో ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా మూడోసారి నరేంద్ర మోడీ ఆధ్వర్యంలో కేంద్ర ప్రభుత్వం ఏర్పడటం, తెలంగాణ రాష్ట్రంలో బిజెపి 8 పార్లమెంటు స్థానాలు గెలవడం, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు, సికింద్రాబాద్ పార్లమెంటు స్థానం నుంచి గెలిచిన కిషన్ రెడ్డికి కేంద్ర బొగ్గు గనుల శాఖ మంత్రి పదవి కేటాయించడం, కరీంనగర్ పార్లమెంటు స్థానం నుంచి రెండోసారి విజయం సాధించిన బిజెపి జాతీయ కార్యదర్శి, కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు బండి సంజయ్‌కి హెూం శాఖ సహాయ మంత్రి పదవి ఇవ్వటం, సింగరేణిలో జరుగుతున్న అక్రమాలపై జాతీయ పార్టీ ఆదేశానుసారం, రాష్ట్ర పార్టీ నిర్ణయం ప్రకారం కమిటీని నియమించి కేంద్ర ప్రభుత్వ బొగ్గు గనుల శాఖ మంత్రి, సెంట్రల్ విజిలెన్స్ కమిటీకి భద్రాద్రి జిల్లా కమిటీ ద్వారా ఫిర్యాదు చేయడం, అసెంబ్లీ, పార్లమెంట్, ఎమ్మెల్సీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీకి పడిన ఓట్లు, భవిష్యత్తులో సాధించాల్సిన లక్ష్యాలను నిర్దేశించుకుంటూ కె.వి.రంగా కిరణ్ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు.

భారీగా హాజరైన భారతీయ జనతా పార్టీ కార్యకర్తలను ఉద్దేశించి రంగా కిరణ్ ఈ సందర్భంగా మాట్లాడారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో భారతీయ జనతా పార్టీ కచ్చితంగా అధికారంలోకి వస్తుందని, ఇటీవల పార్లమెంటు ఎన్నికల్లో సాధించిన స్థానాలు, అంతకుముందు జరిగిన అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపొందిన సీట్ల సంఖ్య ఈ విషయాన్ని తేట తెల్లం చేస్తోందని రంగా కిరణ్ అన్నారు. ప్రజల సమస్యలపై కచ్చితంగా పోరాడాల్సిన అవసరం ఉందని, భారత రాష్ట్ర సమితి ప్రతిపక్ష పాత్రను పూర్తిగా నిర్వీర్యం చేస్తోందని మండిపడ్డారు. తెలంగాణలో, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కార్యకర్తలు పార్టీ విస్తరణ కోసం కృషి చేయాలని.. పార్టీ బాగుంటేనే పదవులు వస్తాయనే విషయాన్ని గుర్తుంచుకోవాలని అన్నారు. పార్టీ కార్యకర్తలకు తాను అండగా ఉంటానని.. ఎప్పుడు ఎలాంటి అవసరం వచ్చినా తన గుమ్మం తలుపులు తెరిచే ఉంటాయని రంగా కిరణ్ అన్నారు. ఇటీవల పార్లమెంటు ఎన్నికల్లో బిజెపి అభ్యర్థికి కొత్తగూడెం అసెంబ్లీ నియోజకవర్గం నుంచి 27 వేల ఓట్ల పైచిలుకు దాకా పడ్డాయని, అదంతా పార్టీ కార్యకర్తల కృషి ఫలితం అని రంగా కిరణ్ అన్నారు.. కేంద్రంలో మూడోసారి మోడీ ప్రభుత్వం ఏర్పడిందని.. ఈసారి కూడా దేశాభివృద్ధికి సంబంధించి బలమైన సంస్కరణలను ప్రవేశపెడతారని రంగా కిరణ్ ఆశాభావం వ్యక్తం చేశారు. వచ్చే ఎన్నికల నాటికి భారతీయ జనతా పార్టీ తెలంగాణలో, ఉమ్మడి ఖమ్మం జిల్లాలో మరింత బలోపేతం కావాలని, కార్యకర్తలు తలుచుకుంటే ఇది సాధ్యమవుతుందని ఆయన పేర్కొన్నారు. అనంతరం జిల్లాలోని అన్ని ప్రాంతాల నుంచి వచ్చిన మండల అధ్యక్షులు, పార్టీ ముఖ్య నాయకులను రంగా కిరణ్ పేరుపేరునా పలకరించారు. అనంతరం వారికి భోజనాలు వడ్డించారు.



# పారిశ్రామిక ఉత్పత్తుల ప్రదర్శన ప్రారంభం

**హైదరాబాద్, జూన్21(కెరటం ప్రతినిధి)**

దక్షిణ భారతదేశంలో అతిపెద్ద పారిశ్రామిక ఉత్పత్తుల ప్రదర్శన 'ఇండోమ్యాక్' ఎగ్జిబిషన్ను ముఖ్య అతిథి శ్రీ కుమగయి, సీ ఓ ఓ డైరెక్టర్, కోయికే కట్టింగ్, వెల్డింగ్ ఇండియా లిమిటెడ్‌బీ హైదరాబాద్ హైటెక్స్ ఎగ్జిబిషన్ సెంటర్‌లో నేడు ప్రారంబించారు. ఈ ఎగ్జిబిషన్ ఈ నెల 23వ తేదీ వరకు జరగనుంది. బీ2బీ ఇండస్ట్రియల్ మెషినరీ, ఇంజనీరింగ్ ఎగ్జిబిషన్ ఇది. ఈ ఎగ్జిబిషన్లో మెషిన్ టూల్స్, ఆటోమేషన్, రోబోటిక్స్, వెల్డింగ్, ఎలక్ట్రికల్, ఇండస్ట్రియల్, ఇంజినీరింగ్ ఉత్పత్తులు, సేవలు, భారీ, తేలిక పాటి యంత్రాలు, యంత్ర పరికరాలు, ఉపకరణాలు, సాధ నాలు, పాక్షిక సాంకేతిక పరికరాలు, ఉత్పత్తులు, ఇంజ నీరింగ్ సాధనాల ప్రదర్శన ఉంటుంది. ం

అత్యాధు నిక సాంకేతికతలు, గ్లోబల్ ఇన్నోవేషన్‌లు, ఆధునిక పరిష్కారాలతో సహా విస్తృతమైన పారిశ్రామిక అప్లికేషన్‌లను ఆవిష్కరించడం దీని ముఖ్య ఉద్దేశం. వీటిలో కొన్ని భారత్‌లో మొదటిసారిగా పరిచయం కానున్నాయి. మూడు రోజుల ఈ ఎక్స్‌పో హైదరాబాద్‌లో జరగనున్న ఇండోమ్యాక్ మూడో ఎడిషన్. అంతకుముందు 2022, 2023 సంవత్సరాల్లో నిర్వహించిన రెండు ఎడిషన్‌లు అపూర్వమైన విజయాన్ని సాధించాయి. ఎగ్జిబిటర్‌లు, సందర్శకులు ఇద్దరికీ ఉపయోగపడింది. ఇండోమ్యాక్ హైదరాబాద్‌తో పాటు జంషెడ్‌పూర్, నాగ్‌పూర్‌తో సహా భారతదేశంలోని ప్రముఖ పారిశ్రామిక కేంద్రాలలో ఏటా జరుగుతుంది. ఈ సంవత్సరం ఇండోమ్యాక్ ఎగ్జిబిషన్‌లో దేశ, విదేశాల నుంచి 200 మందికి పైగా ఎగ్జిబిటర్లు విచ్చేశారు. ఇండస్ట్రియల్ మెషినరీ కొనుగోలుదారులు, అమ్మకందారుల సమ్మేళనాలలో ఇది ఒకటి. 750కి పైగా లైవ్ మెషినరీలను ప్రదర్శిస్తున్నారు. 900కి పైగా ప్రసిద్ధ జాతీయ, అంతర్జాతీయ బ్రాండ్‌లు ప్రదర్శనలో ఉన్నాయి. ఈ మూడు రోజులలో ఎగ్జిబిషన్‌కు పాన్ ఇండియా నుంచి.. ముఖ్యంగా దక్షిణ భారతదేశం, మహారాష్ట్ర, మధ్యప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, ఒరిస్సా రాష్ట్రాల నుంచి 18,000 మంది సందర్శకులు వచ్చే అవకాశం ఉంది. ఈవెంట్ కోసం 12,000 మంది సందర్శకులు ముందస్తుగా నమోదు చేసుకున్నారు. ఎక్స్‌పోకు ప్రవేశం ఉచితం. ఇండోమ్యాక్ ఎక్స్‌పోలో ఇంజినీరింగ్ మెషినరీ, మెషిన్ టూల్స్, ఆటోమేషన్, రోబోటిక్స్, ఇన్‌స్ట్రుమెంటేషన్, హ్యాండ్ టూల్స్, పవర్ టూల్స్, సీఎన్సీ మెషీన్‌లు, మెటీరియల్ హ్యాండ్లింగ్ ఎక్విప్‌మెంట్, హైడ్రాలిక్స్, న్యూమాటిక్స్, వెల్డింగ్ ఎక్విప్‌మెంట్స్, సేఫ్‌డక్ట్స్, సేఫ్‌డక్ట్స్ క్విప్మెంట్, లేజర్ టెక్నాలజీ, ఎన్-ఇండస్ట్రియల్, ఇంజినీరింగ్ సెక్టార్ నుంచి ఇతర కేటగిరీలు కలవు.





## స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వితరణ

**హైదరాబాద్, జూన్21(కెరటం ప్రతినిధి)**

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా స్టాఫ్ యూనియన్ హైదరాబాద్ సర్కిల్ యూనియన్ ప్రధాన కార్యదర్శి, దివంగత వై తారకనాథ్ 20వ వర్ధంతిని 'యూనియన్ డే'గా నిర్వహించారు. ఎల్సీపీసీ యూనిట్ ఆవరణలో దివంగత వై.తారకనాథ్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఎస్‌బీఐఎస్‌యూహెచ్‌సీ ఆధ్వర్యంలో సఫిల్‌గూడలోని మాతృ ఫౌండే షన్‌కు కూలర్లు, హాట్ ప్యాక్‌లు, కుక్కర్లు, కిరాణా వస్తువులు, బ్రెయిలీలో వివిధ సబ్జెక్టుల పాఠ్యపుస్తకాలు, యుటిలిటీ వస్తువులు అందజేశారు. మాతృ ఫౌండేషన్ అంధులకు, అనాథులకు సేవ చేస్తుంది. ఈ సందర్భంగా ఫౌండేషన్ చిన్నారులు తమ ప్రతిభను ప్రదర్శించారు. ఆర్ శ్రీరామ్ చిన్నారులతో మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సికింద్రాబాద్ రీజియన్, రీజినల్ సెక్రటరీ ఎస్ నాగ భాస్కర్, ఎస్‌బీఐఎస్‌యూ హెచ్ సీ ప్రెసిడెంట్ సీహెచ్ శ్రీధర్, డిప్యూటీ జనరల్ సెక్రటరీ, సికింద్రాబాద్ రీజియన్ ఆర్ శ్రీరామ్, యూనియన్ ప్రధాన కార్యదర్శి డీ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.